

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు, శుక్రవారం డిసెంబర్ 01, 2023 www.navatelangana.com

విధుల్లో ధైర్య సాహసం...

- దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన వారిని అడ్డుకున్న పోలీసులు
- ప్రత్యేకంగా అభినందించిన నగర సీపీ

వివరాలు 3 లో...

రేవంత్‌ను ముఖ్యమంత్రి చేయొద్దు

- అధికార మార్పిడి దొంగల మార్పిడి కాకూడదు
- ఏఐసీసీ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నేత బక్క జడ్సన్

వార్త మెయిన్ పేజీలో...



అధ్యక్షా అనేదెవరో..!



- ప్రధాన పార్టీల నుంచి 50కిపైగా కొత్తవారు పోటీ
- రేపు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నరాలు తేగే ఉత్కంఠకు రేపు తెరపడ నుంది. దాదాపు మూడు నెలలుగా విరామం లేకుండా నడుస్తోన్న ఎన్నికల యుద్ధా నికి ఆది వారం జరగబోయే ఓట్ల లెక్కింపుతో ఫుల్‌స్టాప్ పడనుంది. ఈ ఎన్నికల్లో ప్రజలు ఎవరిని ఆశీర్వదించారో ఆ రోజు తెలిపోనుంది. కాగా ఎన్నికల పోలింగ్ ముగిసిన దగ్గర నుంచి గ్రేటర్‌లోని ప్రధాన పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. గెలుస్తామా..? ఓడుతామా..? నియోజకవర్గంలో ఏంటీ పరిస్థితి అని ఆరా తీయడంలో వారంతా మునిగిపోయారు. గత రెండు రోజులుగా అనేక రకాల లెక్కలు వేసుకుంటూ కాలం గడిపేస్తున్నారు. కొన్ని చోట్ల అభ్యర్థులు ఒక అడుగు ముందుకేసి డివిజన్లు, వార్డులు, బస్తీలు, కాలనీల వారిగా సర్వేలు సైతం నిర్వహించారు. ఇప్పుడు ఇదంతా ఒక ఎత్తయితే.. రేపు వెలువడే ప్రజా తీర్పుతో వారి భవితవ్యం ఎంటో తెలనుంది.

ఇదిలావుంటే ఈ సారి ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ, ఎంఐఎంతో పాటు ఇతర పార్టీల నుంచి కొత్తగా అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య ఎక్కువే. అయితే ప్రధాన పార్టీల నుంచి కొత్తగా 52 మంది పోటీ చేస్తున్నారు. కాగా మొదటిసారి అసెంబ్లీకి పోటీచేస్తున్న వీరికి రాష్ట్ర శాసనసభలో అడుగుపెట్టే అవకాశం ఓటర్లు ఎంతమందికి ఇచ్చారు అనేది ఆదివారం నాటి ఫలితాలతో మిగతా 7 లో

నగరంలో అదే తీరు..

- ఎంత ప్రయత్నించినా పెరగని ఓటింగ్ శాతం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మళ్లీ పాతకథే పునరావృతమైంది. రాజ్యాంగం కల్పించిన ఓటు హుక్కును సద్వినియోగం చేసుకునేందుకు కొందరు విదేశాలల్లో ఉన్నవారు సైతం నగరానికి వచ్చి తమ ఓటు హుక్కును వినియోగించుకుని ఇతరులకు స్ఫూర్తి చాటారు. అయినా కొందరు నగరంలో ఓటేయ్యడానికి పెద్దగా ఆసక్తి చూపలేరు. మరికొందరు డబ్బులు ఇవ్వలేదని, ఇంకొందరు ఏ ప్రభుత్వం వస్తే ఏం చేస్తారనే నిర్లక్ష్య ధోరణితో ఇంటికే పరిమితమయ్యారు. ఓటు వేసేందుకు గేటెడ్ కమ్యూనిటీ, అపార్టుమెంట్ వాసులుకూడా అంతగా ఆసక్తి చూపలేదు. బయటికి వచ్చి ఓటు వేయ్యలేదని తెలుస్తోంది. నగరంలోని 15 నియోజకర్గాల పరిధిలో మొత్తం 45,36,852 లక్షల మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 23,22,623 ఉన్నారు. మహిళలు 22,13,902 ఉండగా, ఇతరులు 327 మంది ఉన్నారు. కొత్తగా 18 నుంచి 19 ఏండ్ల ఓటర్లు 77,522 ఉన్నారు. ఇక 20 నుంచి 29 వయస్సున్న వారు 7,24,364 ఓటర్లుండగా, 30 నుంచి 59 వయస్సు గల ఓటర్లు 30,68,513లక్షల మంది ఉన్నారు. 60ఏండ్లు దాటిన వారు 6,66,453 మంది ఉన్నారు. కానీ నగరంలో 46.56 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. ప్రతిసారీ ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా ఆశించినంత మేరకు ఫలితాలు రావడం లేదు. కొందరు సొంతూళ్లకు వెళ్లగా, మరికొందరి ఓట్లు రెండుచోట్ల ఉండడం, ఇంకొందరు ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, దేశవిదేశాలల్లో ఉండడంతో ఓటింగ్ శాతం తగ్గుముఖం పట్టొచ్చని కొందరు నగరవాసులు అభిప్రాయ పడుతున్నారు. పక్కాగా ఓటరు వెరిఫికేషన్ చేస్తే తప్పా ఓటింగ్ శాతాన్ని పెంచలేమని అభిప్రాయపడుతున్నారు.

సొంతూర్లకు పయనం...

ప్రభుత్వ, కార్పొరేట్ కంపెనీలు సెలవులు ప్రకటించడంతో చాలా మంది ఓటింగ్‌కు దూర మయ్యారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న సిద్దిపేట, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, జహీరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన ఓటర్లు తమ సొంతూరిలో ఓటేవేసేందుకు ఉత్సాహం చూపించారు. గురు వారం సెలవు కావడంతో శని, ఆదివారం కలివస్తుందని చాలా మంది శుక్రవారం సెలవు పెట్టారు. తమ ఓటు హుక్కును వినియోగించుకునేందుకు కొందరు పిల్లాపాపలతో కలిసి కార్లు, బైకులు, బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లాగా, మరికొందరు వరుసగా సెలవులు రావడంతో గ్రామాలకు వెళ్లిపోయారు.

ఇదిలావుండగా కొందరు ఓటర్లు మాత్రం తమ ఓటు లేకపోవ డంతో నిరాశ చెందారు. 18 ఏండ్లు నిండి కొత్తగా ఓటు హుక్కు పొందిన యువత ఓటేసేం దుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చినా వారి పేర్లు జాబితాల్లో కనిపించకపోవడంతో నిరాశగా వెనుతిరిగి సంఘటనలున్నాయి. వివిధ కారణాల వల్లా నగరంలో ప్రతిసారీ ఓటింగ్ శాతం తగ్గుతుందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

- కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తికావడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు ఈవీఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌లపై దృష్టి సారించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కేంద్రబలగాలతోపాటు స్థానిక పోలీసులను రంగంలోకి దించారు. చీమ చిటుక్కుమన్నా తెలిసేవిధంగా 24గంటలపాటు కేంద్రబలగాలతో కూడిన సెక్యూరిటీతోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్లలోని కమాండ్ కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. నగరంలోని 15 నియోజక వర్గాలకుగాను 13 కౌంటింగ్ సెంటర్లను ఏర్పాటు చేయగా, మేడ్చేల్ జిల్లా పరిధిలోని 5 అసెంబ్లీ నియోజక వర్గాలకుగాను కీసరలో కౌంటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెల 3న ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుండడంతో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 ఆంక్షలు విధించారు. ఓట్లలెక్కింపు కేంద్రాల వద్ద 500మీట్లర వరకు పాసులున్న వారిని తప్పా ఎవరినీ అనుమతించరు. ర్యాలీలను నిషేధించారు. శుక్రవారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ కీసరలోని హెూలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటిగ్ సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ చేపట్టిన ఏర్పాట్లు, భద్రతపై ఆరా తీశారు. పలు సలహాలు, సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

రాష్ట్ర పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం



- ఫైల్స్, ఫర్నిచర్, కంప్యూటర్లు దగ్ధం
- అగ్ని ప్రమాదం ఉద్దేశపూర్వకంగా చేసినట్టు ఉంది : సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ
- ఘటనా స్థలం సందర్శన

వార్త మెయిన్ పేజీలో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

కొంపల్లిలో 'ఆర్ట్ గాలరీ' ఏర్పాటు



నవతెలంగాణ-అంబర్‌పేట:
మేడ్చల్‌లో ఇప్పటి వరకు కొనసాగిన అద్భుత కళా ఖండాల 'ఆర్ట్‌గాలరీ' ని కొంపల్లిలోని నూతన ప్రాంగణంలోకి మార్చినట్లు సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు తెలిపారు. సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఆర్ట్ గాలరీని సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బర్కత్పురలోని సంస్థ కార్యాలయంలో ధర్మారావు మాట్లాడుతూ అద్భుత కమల హస్త కళాఖండాల భాండాగారం (ఆర్ట్ గాలరీ) ప్రపంచ తెలుగు ప్రజలను అబ్బురపరుస్తోందన్నారు. 11 ప్రపంచ రికార్డుల గ్రహీత, హస్తకళాకారిణి ఆర్ట్ గాలరీ డైరెక్టర్ డాక్టర్ పి.కమల ప్రసాదరావును అభినందించారు. కార్యక్రమంలో రసమయి డాక్టర్ యం.కె.రాము, వంశీ రామరాజు, మహ్మద్ రఫీ, అమరకాంత రెడ్డి, సారిపల్లి కొండలరావు, డాక్టర్ ప్రసాద్ తోటకూర, కల్పన తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి ఏఆర్‌టి సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కమ్యూనిటీ వారు మరింత అప్రమత్తంగా ఉంటూ మందులను సక్రమంగా తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీలకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలను వినియోగించుకోవాలన్నారు. మానసికంగా ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. అపోహలు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. చికిత్స తీసుకుంటున్న కమ్యూనిటీకి గ్రూపులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎం ఓ డాక్టర్ సాధన, డాక్టర్ వెంకటేష్, ఏ ఆర్ టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సువీత రాథోడ్, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది, కమ్యూనిటీ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి నందీప్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాం నగర్ డివిజన్ సీనియర్ నాయకులు పులి నందీప్ గౌడ్ అన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతు న్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు భావించి, తెలంగాణ పాలకులను మార్పు చేసే దిశగా ప్రజలు భావించడం సంతోషకరమన్నారు. ఎన్నికల పూర్తై ఎగ్జిట్ పోల్స్ వెలువడిన నేపథ్యంలో పులి సందీప్ గౌడ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని భావించారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అత్యధిక స్థానాలను సొంతం చేసుకో బోతున్నట్టు చెప్పారు. ముషీరాబాద్ నియోజక వర్గంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హాయంలో రాష్ట్ర ప్రజలంతా ఇందిరమ్మ రాజ్యం చూడబోతారన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్ అని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రాబోతున్నట్టు తెలిపారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

- డాక్టర్ ముజీబ్
- ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో
ఎయిడ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు, యువజన సంఘాలు కృషి చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) అన్నారు. నాంపల్లిలోని టీఎన్జీవో యూనియన్ జిల్లా కార్యాలయంలో నవ భారతి నిర్మాన్ ఫౌండేషన్ రూపొందించిన ఎయిడ్స్ హెచ్‌ఐవీ వాల్ పోస్టర్‌ను ముజీబ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవీ, ఎయిడ్స్ బాధితులపై వివక్ష చూపకుండా వారికి చేయూతనందించాలని, స్వచ్ఛంద సేవా సంస్థలు ఎయిడ్స్ వ్యాధి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు శిబిరాలు ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తూ.. ఈ వ్యాధి సోకకుండా అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ హెచ్‌ఐవీ ఇన్ఫెక్షన్ ప్రస్తుతం నయం కానందున ఎయిడ్స్ అవగాహన కోసం ఎలిసా పరీక్ష ద్వారా హెచ్‌ఐవిని గుర్తించవచ్చన్నారు. వైరస్ సోకిన మూడు నుంచి ఆరు నెలల తర్వాత వ్యాధి బయట పడుతుందన్నారు. విడవని జ్వరం, విపరీతంగా చెమట హెచ్‌ఐవీ ప్రారంభ లక్షణాలు అని తెలిపారు. నవభారతి నిర్మాన్ ఫౌం డేషన్ అధ్యక్షులు బత్తుల హేమంత్ మాట్లాడుతూ కౌగిలింత, షేక్‌హ్యాండ్స్ ఇవ్వడం వలన హెచ్‌ఐవీ వ్యాపించదని, గాలి నీరు దోమ కాటు వలన హెచ్‌ఐవీ వచ్చే అవకాశం లేదన్నారు. ఈ వాల్ పోస్టర్‌ను యూని వర్సిటీ డిగ్రీ పీజీ కళాశాలలు, యువజన సంఘాలు, లైబ్రరీస్ రైల్వే స్టేషన్స్, బస్ డిపోలలో పోస్టర్ ప్రదర్శన చేసి అవగాహన కలిగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కుర్రాడి శ్రీనివాస్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శస్త్ర, ఏపీఆర్వో వహీద్, ఎక్సైజ్ డిపార్టుమెంట్ కృష్ణ, నవీన్, మహమ్మద్ జీషాన్ తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్‌కు తమ ఉసురు తగులుతుంది'

- తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్
రాష్ట్రంలో 52 లక్షల మంది ఉన్న ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్ పార్టీకి తమ ఉసురు తగులుతుందని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ ఆరోపించారు. శుక్రవారం హైదర్‌గూడలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 14వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి మహాసభ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చొప్పరి శంకర్ ముదిరాజ్ మాటాడుతూ గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి అమరుడు పోలీస్ కిష్టయ్యకు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని, తొలి అమరుడిగా ఆయన పేరు ప్రకటించలేదని, కిష్టయ్య పేరుపై జిల్లా, కళాశాల ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు.ముదిరాజ్ ల సంక్షేమాన్ని విస్మరించిన పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠంగా నిలుస్తాయన్నారు.రేపు ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జె.ఈశ్వరి బాయి 105వ జయంతి



నవతెలంగాణ-హిమాయత్ నగర్
గొప్ప స్వతంత్ర సమరయోధురాలు, సంఘ సంస్కర్త జె.ఈశ్వరి భాయి 105వ జయంతి వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ట్యాంక్ బండ్ పై జె.ఈశ్వరి బాయి విగ్రహానికి పలువురు ప్రజా, కుల సంఘాల నేతలు, ఆమె కుటుంబ సభ్యులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి, గీత స్పెషలిస్ట్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ రామచంద్రరెడ్డి, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షులు బి.మహేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్ లు కలిసి గతంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు ఈశ్వరి భాయి చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.

కానిస్టేబుల్ కిష్టయ్యకు నివాళి



నవ తెలంగాణ-అంబర్‌పేట
తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య జయంతి సందర్భంగా తెలంగాణ మన ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణగూడలో ముదిరాజ్ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా కానిస్టేబుల్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, పిట్ల నాగేష్ ముదిరాజ్, శ్రీనివాసరాజు, సంపత్, సతీష్, నర్సింగ్, వరుణ్ తేజ్లలతో పాటు పలువురు ముదిరాజ్ ప్రముఖులు పాల్గొన్నారు.

'సోనీ ఇన్ జోన్ హెచ్-5 గేమింగ్ హెడ్ సెట్'



నవతెలంగాణ-హిమాయత్ నగర్
సోనీ ఇండియా ఇన్ జోన్ హెచ్-5 వైర్‌లెస్ హెడ్‌సెట్‌ను శుక్రవారం విడుదల చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. 28 గంటల నిరంతరాయ గేమ్‌ప్లేను అందిస్తుంది. పొడిగించిన పీసీ గేమ్‌ప్లే సెషన్‌లలో సౌకర్యాన్ని అందిస్తుంది. ప్రఖ్యా త ఈ స్పోర్ట్స్ టీమ్ ఫెనాటిక్ తో సన్నిహిత సహకారంతో అభివృద్ధి చేయబడిన ఇన్ జోన్ హెచ్-5 విజయం కోసం రూపొందించబడింది. ఇన్ జోన్ హెచ్-5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్ 3డీ సౌండ్ పొజిషనింగ్‌తో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుంది. గేమ్‌లో ఒక అడుగు ముందుకు వేయడానికి లీనమ య్యే ఆడియో రియలిజం, ఖచ్చితమైన ధ్వని అందిస్తుంది. ఇన్ జోన్ హెచ్-5 తేలికైనది, సౌకర్యవం తమైనది, మన్నికైనది కాబట్టి మారథాన్ గేమింగ్ సెక్షన్ల కోసం ఖచ్చితమైన సమ్మేళ నాన్ని అందిస్తుంది. భారత దేశంలోని సోనీ రిటైల్ స్టో ర్, ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్ లు, ఇతర ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లలో రూ. 15, 990 ధరలో ఇన్ జోన్ హెచ్-5 అందుబాటులో ఉంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

బ్రోచర్ ఆవిష్కరణ

-దక్షిణ భారత్, మహారాష్ట్ర మధ్యభారత్ బంజారా సేవ సమితి



నవతెలంగాణ-బంజారాహిల్స్

11 రాష్ట్రాలకు చెందిన బంజారాల సమస్యల తెలుసుకోవడానికి నూతన సంవత్సరం జనవరి-24వ సంవత్సరం 13 14 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నట్లు దక్షిణభారత్, మహారాష్ట్ర మధ్యభారత్ బంజారా సేవలాల్ సమితి వ్యవస్థాపకులు ముఖ్య సలహాదారులు మాజీమంత్రి, ఎంపీ రవీంద్ర నాయక్, జాతీయ కన్వీనర్ జి.రవినాయక్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి బ్రోచర్‌ను ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ బంజారా సేవాలాల్ సమితి ఆధ్వర్యంలో 11 రాష్ట్రాల్లో రవినాయక్ పర్యటిం చారని, బంజార్లలకున్న సమస్యలు తెలుసుకోని జనవరి 2024 13 14 తేదీల్లో నిర్వహించే బంజారా కాంక్లిక్ తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జునసాగర్‌లో 11 రాష్ట్రాలకు చెందిన బంజారాలకు పాల్గొని వారికి సమస్యల పరిష్కారానికి వేదికలో పాల్గొన్న పెద్దలు చర్చ గోష్టి కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ నాయక్ తదితవకెలె పాల్గొన్నారు.

విధుల్లో ధైర్య సాహసం

- దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన వారిని అడ్డుకున్న పోలీసులు
- ప్రత్యేకంగా అభినందించి నగర సీపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



సమర్థవంతంగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మరింత పేరుప్రతిష్టలు తీసుకొచ్చిన ఓ ఎస్ఐతోపాటు ఇద్దరు కానిస్టేబుళ్లను నగర సీపీ సందీప్‌శాండిల్య ప్రత్యేకంగా అభినందించారు. దొంగ ఓట్లు వేసేవారిని ధైర్యంగా అడ్డుకోవడంతో పోలీసుల ధైర్యాన్ని ప్రశంసించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నగరంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నగరంలో గురువారం జరి గిన పోలింగ్ సంద్భంగా షాహినాథ్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొందరు పురుషులు, మహిళల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తీవ్ర వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ జీ.అంబిక తమ పరిధికాకున్నా వెంటనే స్పందించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా షాహినాథ్‌గంజ్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతోపాటు దగ్గరుండి ఆమె ఇరువర్గాలను నివారించారు. ఇదిలావుండగా హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొందరు యువకులు పోలింగ్ బూత్‌లో బోగస్ ఓట్లు వేసేందుకు వచ్చారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వినయ్ కుమార్ అనుమానం వచ్చి వారిని అడ్డుకుని ఆరా తీశారు. ఆ సమయంలో వారు వాగ్వాదానికి దిగినప్పటికీ వారిని నివారించి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పోలింగ్ భూత్‌లో కొందరు వ్యక్తులు బోగస్ ఓటు వేసేందుకు వచ్చారు. గమనించిన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ భోస్తే క్రిష్ణ కుమారి వారిని అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. విషయం తెలుసుకున్న నగర సీపీ సందీప్ శాండిల్య వారిని బంజారాహిల్స్‌లోని సీపీ కార్యా లయానికి పిలిపించారు. వారిని ప్రత్యేకంగా అభినందించిన సీపీ వారికి రివార్డ్స్ అందజేశారు. పోలీస్ ప్రతిష్టను మరింత పెంచడంతోపాటు ధైర్యసాహాలు ప్రదర్శించినందుకు వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీలు విక్రమ్‌సిగ్ మాన్, విశ్వప్రసాద్‌లు పాల్గొన్నారు.

జలమండలి ఉద్యోగి పదవీ విరమణ

- సత్కరించిన అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



జలమండలిలో పనిచేస్తున్న ఉద్యోగి పదవీ విరమణ పొందారు. బోర్డు పరిధిలోని ఓ అండ్ ఎం డివిజన్ 17లో ఎస్పీఈగా విధులు నిర్వర్తిస్తున్న లలిత శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఖైరతాబాద్‌లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి పీఅండ్‌ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతితోపాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈశ్వరిబాయి జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలి

- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక

నవతెలంగాణ-కల్చరల్

యువత దేశ సంపద అనీ,వారికి మహ నీయురాలు ఈశ్వరి బాయి జీవిత చరిత్ర తెలుసుకోవడం వల్ల ఆమె ఆదర్శంగా జాతి సంక్షేమానికి వారు కృషి చేస్తారని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జె ఈశ్వరి బాయి మెమోరియల్ ట్రస్ట్ నిర్వహణలో స్త్రీ సంక్షేమ ఉద్యమ కారిణి దళిత జన బంధవి ఈశ్వరి బాయి 105 వ జయంతి సందర్భంగా ఆమె పేరిట ఏర్పాటు చేసిన స్మారక పురస్కారం బాబా సాహెబ్ అంబేద్కర్ తో ఈశ్వరి బాయి తో సన్నిహిత సంబంధం వున్న ప్రొఫెసర్ బుసీకి బహుకరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ నగేష్ పాల్గొని పురస్కారాన్ని బహూకరించి మాట్లాడారు. శాసనసభలో తెలంగాణ పట్ల వివక్షతకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం గళమెత్తిన యోధురాలు ఈశ్వరి బాయి అన్నారు. విద్య ద్వారానే పలు సమస్యలకు పరిష్కారమని నమ్మి విద్యా సంస్థల స్థాపనకు కృషి చేశారని ఆయన వివరించారు.

ముమ్మరంగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు

- 14 రౌండ్‌ల లెక్కింపు.. పోలింగ్ శాతం 53.75శాతం నమోదు
- పోలీసులకు సహకరించాలి : ఏసీపీ జైపాల్ రెడ్డి
- గెలుపుపై అభ్యర్థుల ధీమా
- స్ట్రాంగ్ రూమ్ వద్ద భారీ బందోబస్తు

నవతెలంగా-ఓయూ





సికింద్రాబాద్ అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసిన విషయం తెల్సిందే. మెట్టుగూడా డివిజన్ పరిధిలో పోలింగ్ బూత్ 40లో ఈవీఎంలు మొరాయించిన సందర్భంగా అక్కడ రాత్రి పూట 8గంటల వరకు అధికారులు పోలింగ్ నడిపారు. తెల్లవారు జామున 4 గంటలకు అభ్యర్థులు సమక్షంలో ఈవీఎంలు ఓయూలోని దూరవిద్య కేంద్రంలో డీఆర్సీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు.

పోలింగ్ వివరాలు:

మొత్తం ఓట్లు 2,62,517,

పోలైన మొత్తం ఓట్లు : 1, 41, 104 ,

పురుషులు :-70,833

మహిళలు :-70,262

ఇతరులు :-09

మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 53.75శాతం ఓటింగ్ పోలింగ్ అయ్యింది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల అంటే 07శాతం పోలింగ్ పెరిగింది.

ముమ్మరంగా కౌంటింగ్ ఏర్పాట్లు : ఇక శుక్రవారం ఉదయం నుండే ఓయూలో దూర విద్య కేంద్రం లో గల డీఆర్సీ కేంద్రంలో హాల్ నెంబర్ 1లో ఎన్నికల లెక్కింపు కోసం ఏర్పాట్లు ఆర్ ఓ ఎస్.ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్నారు. మొత్తం 14 టేబుల్స్ ఏర్పాటు చేశారు, 2 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్స్ కోసం ఏర్పాటు చేశారు. 14 రౌండ్‌లలో కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకొక్క టేబుల్ వద్ద 2అధికారులు ఒక అటెండర్ ఉంటారు. ఇక ఒకొక్క పార్టీల అభ్యర్థులకు 14 మంది కౌంటింగ్ ఏజెంట్ పాస్‌లు ఇవ్వనున్నారు. మొత్తం 350 మంది ఉద్యోగు లు కౌంటింగ్ విధుల్లో పాల్గొంటారు. సెల్‌ఫోన్ లోపలకు అనుమతించమని అధికారులు చె ప్పారు. 7గంటల వరకు అభ్యర్థులు లోపలికి చే రుకోవాలని, 8 గంటలకు లెక్కింపు ప్రారంభం కానున్నదని తెలిపారు. ఇక మరొక వైపు మధ్యాహ్నం వరకు పూర్తి స్థాయిలో ఫలితాలు వెల్లడయ్యేందుకు అవకాశాలు ఉన్నాయి.

144 సెక్షన్ అమల్లో ఉంటుంది, పోలీసులకు సహకరించాలి ఏసీపీ జైపాల్ రెడ్డి



ఆదివారం నగరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఏసీసీ జైపాల్ రెడ్డి చెప్పారు. డీ ఆర్సీ కేంద్రానికి 200 మిటర్స్ పరిధిలో ఎవరు ఉండరాదు అని, అభ్యర్థులు ఎలాంటి ఊరేగింపు చెయ్యద్దని, పరిసరాల్లో మద్యం సేవించి రావద్దన్నరు.ఎవరైనా ఆర్ ఓ జారీ చేసిన పాస్ ఉంటేనే లోపాలకు రావాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొదన్నారు. అటు అభ్యర్థులు, కార్యకర్తలు, నేతలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు స్ట్రాంగ్ రూమ్ వద్ద భారీ బందోబస్తు తో పాటుగా ,ఫైర్ సేఫ్టీ పరికరాలు కేంద్రబలగాలు పహారలో ఉంచారు.ఏసీపీ జైపాల్ రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు.

గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

ఇక పోలింగ్ ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. బూత్‌ల వారీగా జరిగిన పోలింగ్ పై అరా తీస్తున్నారు. ఇక సికింద్రాబాద్ ఎవరు గెలుస్తారు అన్నది హాట్ టాఫిక్‌గా మారింది. అన్ని ప్రాంతాల్లో గెలుపు ఓటముల పై జోరుగా చర్చ జరుగుతోంది. ప్రధాన పోటీ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థి మధ్య ఉండగా, బీజేపీ అభ్యర్థికి వచ్చే ఓట్లపై కూడా ఈ ఇద్దరి అభ్యర్థుల గెలుపు ఓటమి ఆధారపడి ఉంటుందని స్థానికులు చర్చిస్తున్నారు. మరొక వైపు పద్మరావు హ్యాట్రిక్ కొట్టుతారా ? అదం సంతోష్ బోణికొట్టి తన సత్తాచాటుతారా ?వేచి చూడాల్సిందే.ఇక్కడ ఎవరి గెలిచిన 2 నుండి 3లోపు మెజార్టీతోనే గెలిస్తారు అన్న అభిప్రాయాలను స్థానికులు వ్యక్తంచేస్తున్నారు.ఇక్కడ జరిగిన సైలెంట్ ఓటింగ్ ఎవరిని విజేత చేస్తుందో వేచి చూడాల్సిందే.



c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 02, 2023 | www.navatelangana.com

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 57.19 పోలింగ్ శాతం నమోదు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ - 2023 ఎన్నికలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 57.19 పోలింగ్ శాతం నమోదయింది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 6 లక్షల 99 వేల 1 వంద 30 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు ఓట్లు 3 లక్షల 66 వేల 707 , స్త్రీల ఓట్లు 3 లక్షల 32 వేల 264, ఇతరుల ఓట్లు 159 ఉండగా , పోలైన పోలింగ్ ఓట్లు పురుషుల ఓట్లు 2 లక్షల 6 వేల 973 , స్త్రీల ఓట్లు 1 లక్ష 92 వేల 828, ఇతరుల ఓట్లు 51 మొత్తం 3 లక్షల 99 వేల 852 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుత్బుల్లాపూర్ లో 57.19 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

2018 ఎన్నికలతో పోలిస్తే... పెరిగిన ఓటర్లు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 2018 ఎన్నికలలో ఓటర్లు 5 లక్షల 16 వేల 259 ఉండగా పోలింగ్ సమయంలో ఈవీఎం మిషన్లో నమోదైన ఓట్లు 2 లక్షల 82 వేల 99 ఓట్లు ఉన్నాయి. ఈ లెక్క ప్రకారం ఓటింగ్ 55.96 శాతంగా నమోదయింది. తాజాగా గురువారం ఓటింగ్ ముగిసే సరికి 3 లక్షల 99 వేల 852 ఓట్లు పోలయ్యాయి. దీనిని బట్టి చూస్తే గతంలో కన్నా 1 లక్ష 10 వేల 943 ఓట్లు అదనంగా పోలయ్యాయి.

అభిరుచి ఉన్న రంగాల్లో విద్యార్థులను ప్రోత్సాహించాలి



- నీటి రక్షణ కోసం ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిజ్ఞ
- ఘనంగా 'అంబిటస్ వరల్డ్ స్కూల్' వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

భౌరంపేట్‌లోని "అంబిటస్ వరల్డ్ స్కూల్' వార్షికోత్సవ వేడుకలు "షేడ్స్" పేరిట అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ సందేశాత్మక నత్యాలు, కళా ప్రదర్శనలతో అలరించారు. ఈ సంస్థ చిన్నారుల విభాగమైన 'అంబిటస్ కిడ్స్ వరల్డ్ స్కూల్' చిన్నారుల హద్యమైన నత్యాలు ఆకర్షించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పర్యావరణ సామాజిక పాలన, టాన్ల ప్లాట్ఫామ్స్ లిమిటెడ్ డైరెక్టర్ మధుశ్రీ వేమూరి పాల్గొన్నారు. అంబిటస్ వరల్డ్ స్కూల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నరేంద్ర ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు ఈ కార్యక్రమాన్ని తిలకించి హర్షం వెలిబుచ్చారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రాణాధారమైన నీటి ప్రాముఖ్యతను, నీటిని కాపాడుకునే ఆవశ్యకతను తెలియజేయడానికి నీటి గీతాన్ని ఆలపించి, నీటి రక్షణ కోసం ప్రతిజ్ఞ చేయడం ఆహుతులను రంజింపజేసింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ లలితానాయుడు మాట్లాడుతూ నేటి విద్యారంగంలో విద్యార్థులను అభిరుచి ఉన్న అన్ని కళా రంగాల్లో వారిలోని ప్రతిభను, సజనాతను వెలికితీసి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దే దిశగా అంబిటస్ వరల్డ్ స్కూల్ కృషి చేస్తుందని తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోని వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70.74 శాతం పోలింగ్ నమోదవడంతో నెటిజన్లు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు నెటిజన్లు ఈ సందర్భంగా అభిప్రాయపడుతున్నారు. హైదరాబాదులో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్ నమోదవడంతో బాగా చదువుకున్న వాళ్లు కూడా ఓటు హక్కును వినియోగించుకోకపోవడం కొంతమందిని అసహనానికి గురిచేస్తోంది. విద్యావంతులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో కూడా పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం అవుతుంది. ఈ క్రమంలో కొన్ని దేశాలలో ఓటు వెయ్యకుంటే జరిమానా విధించే పద్ధతి ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. తెలంగాణ ఓటర్లు. ఆస్ట్రేలియాలో, బెల్జియంలో ఓటు వేయకపోతే జరిమానా విధిస్తున్నారని, గ్రీసు, ఈజిప్టు వంటి దేశాలలో జైలు శిక్ష కూడా ఉంటుందని చెబుతున్నారు. సరైన కారణం లేకుండా ఓటు వేయలేదు అని తెలిస్తే జైలు శిక్ష విధిస్తారని చెబుతున్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు నెటిజన్లు ఓటు హక్కు వినియోగించుకోని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ట్విట్టర్ వేదికగా విజ్ఞప్తులు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోని వారికి ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని, అంతేకాదు ఆదాయపన్ను పెంచడం లాంటి జరినామాలు కూడా విధించాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓటింగ్ తప్పనిసరి అనే నిబంధన తీసుకురావాలని అంటున్నారు.

'వివేకానంద్ హ్యాట్రిక్ విజయం ఖాయం'

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ హ్యాట్రిక్‌గా చరిత్ర సృష్టించబోతున్న సందర్భంగా శుక్రవారం సాయంత్రం మాజీ వార్డు సభ్యులు అబ్దుల్ ఖాదర్, విజయనగర్ కాలనీ ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలు నేత, సీనియర్ నాయకులు ఎండి.షాకీర్, నాగరాజ్, అలీ శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారు ఆశ భావం వ్యక్తం చేశారు.

గూగుల్ చూసి మందులిస్తే.. తీవ్రమైన కిడ్నీ సమస్య

- కుమార్తెకు అతిగా యాంటీబయాటిక్స్ ఇచ్చిన తండ్రి
- కిడ్నీల్లో పదే పదే రాళ్లు, మాట్రిక్స్, ఇన్ఫెక్షన్
- ఆపరేషన్ చేసి సమస్యను తగ్గించిన ఏఐఎన్‌యూ వైద్యులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

తనకు ఏదో సమస్య ఉందని చెప్పగానే బహుశా అది ఫలానా సమస్య అయి ఉండొచ్చని అన్న ఓ తండ్రి.. తన కుమార్తెకు గూగుల్ పరిజ్ఞానంతో తెలిసీ తెలియకుండా అతిగా యాంటీబయాటిక్స్ ఇవ్వడం, అది కూడా కోర్సు పూర్తిగా కాకుండా రెండు, మూడు వాడేసి ఆపేయడం వల్ల ఆమెకు ప్రాణాల మీదకు వచ్చింది. ఆ యువతికి తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో పాటు మూత్రపిండాల్లో మాట్రిక్స్ (ప్రోటీన్లు గట్టిబడిపోవడం వల్ల ఏర్పడే రాళ్లలాంటివి) ఏర్పడి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సికింద్రాబాద్ విక్రంపురి కాలనీలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు ఆమెకు విజయవంతంగా చికిత్స చేసి నయం చేశారు. ఈ కేసు వివరాలను ఏఐఎన్‌యూ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర కులకర్ణి తెలిపారు. "ఆర్కిటెక్టుగా పనిచేసే ఆ యువతికి గతంలో ఒకసారి కిడ్నీలో రాళ్లు ఏర్పడినప్పుడు వేరే ప్రయివేటు ఆస్పత్రిలో చూపించగా, వాటిని తీయడం కుదరదని చెప్పారు. దాంతో ఏఐఎన్‌యూకు రాగా, ఆమెకు ముందుగా సీటీస్కాన్ చేసి చూశారు. అందులో 10-13 మి.మీ. పరిమాణంలోని కొన్ని రాళ్లు ఉన్నాయి. అవి మూత్రపిండానికి, మూత్రనాళానికి మధ్యలో ఉన్నాయి. మొత్తం 8 రాళ్లుండగా, వాటిలో రెండే మామూలు రాళ్లు. మిగిలిన ఆరు మాట్రిక్స్ స్టోన్స్. ఏడాదిన్నర క్రితం ఆమె కిడ్నీలో రాళ్లు ఉన్నాయని శస్త్రచికిత్స చేయించుకున్నారు. అప్పుడు కొన్ని మాత్రమే తొలగించి, మిగిలినవి వదిలేశారు. ఆ తర్వాత ఆమెకు పదే పదే జ్వరం వస్తూ, మూత్రద్వారం వద్ద మంటగా అనిపించేది. అయినా వైద్యులను సంప్రదించలేదు. వైద్య రంగంతో ఏమాత్రం సంబంధం లేని తన తండ్రి చెప్పడంతో యాంటీబయాటిక్స్ వాడేవారు. అది కూడా ఒకటి, రెండు మాత్రమే వేసుకుని, ఆపేసేవారు. ఇలా ఏండ్ల తరబడి అరకొరగా యాంటీబయాటిక్స్ ఉపయోగించారు. దీనివల్ల శరీరంలోని బ్యాక్టీరియా మొండిగా మారిపోయి, దానివల్ల ప్రోటీన్లన్నీ గట్టిబడి, అవి మాట్రిక్స్‌గా అవుతాయి. ఇటీవల ఆమెకు మళ్లీ జ్వరం రావడం, సమస్య ఎక్కువగా ఉందనిపించడంతో ఆస్పత్రికి వచ్చారు. కిడ్నీ బ్లాక్ కావడం, మూత్రనాళంలో ఇన్ఫెక్షన్ రావడంతో సమస్య వచ్చిందని గుర్తించాం. దాంతో ముందుగా ఆమెకు బయటి నుంచి క్యాథెటర్ అమర్చి, దాన్నుంచి ఇన్ఫెక్ట్ అయిన మూత్రాన్ని బయటకు పంపించాం. తర్వాత రెండో సర్జరీలో రాళ్లు తీయడానికి ప్రయత్నించాం. శస్త్రచికిత్స తర్వాత ఆమెతో మాట్లాడితే, తనకు మూత్రనాళ ఇన్ఫెక్షన్ (యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్-యూటీఐ) ఉందనిపించిన ప్రతిసారీ యాంటీబయాటిక్స్ వాడేదాన్నని చెప్పారు. తగిన మోతాదులో వాడకుండా సగంలో మానేయడం వల్ల ఆమెకు ఒక పట్టాన మందులకు లొంగని బ్యాక్టీరియా ఏర్పడింది. ఇలాంటి కేసుల్లో తప్పనిసరిగా మరింత బలమైన యాంటీబయాటిక్స్ కోర్సు ప్రకారం వాడాల్సి వస్తుంది. దానికితోడు ఈ ఇన్ఫెక్షన్ కారణంగానే మాట్రిక్స్ ఏర్పడి పదే పదే ఇబ్బంది తలెత్తుతుంది. అందువల్ల వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకూడదు. అవి కూడా పూర్తి కోర్సు వాడాలి తప్ప సగంలో మానేయకూడదు. ఈ మాట్రిక్స్ స్టోన్స్ మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తాయి, వీటిని తొలగించడానికి పీసీఎన్ఎల్ సరైన చికిత్స" అని డాక్టర్ రాఘవేంద్ర కులకర్ణి వివరించారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని రెడ్ రోజ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మెన్ సయ్యద్ హమీద్ ఉద్దీన్ అన్నారు. హైదరాబాద్ యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ ఆవరణలో డీఈఆర్‌డీఓ చౌరస్తా పరిధిలోని ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ రోజ్ మార్ట్ ను మహమ్మద్ సమీ, రెహమాన్, మహమ్మద్ జియా, రెహమాన్, సయ్యద్ జీషన్ ఉద్దీన్, చైర్మెన్ ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు కలిసి పూలమాలలు వేసి, శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల వస్తువులు, గృహ అవసరాలు, చిన్నపిల్లల నుండి పెద్దల వరకు దుస్తులు ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ప్రధాన రహదారి పైన ఏ లాంటి ట్రాఫిక్ సిబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యలో

టెన్త్, ఇంటర్ ప్రత్యేక ప్రవేశాలకు గడువు పొడిగింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా దూరవిద్య పది, ఇంటర్ ప్రత్యేక ప్రవేశాల గడువును ఈనెల 11వ తేదీ వరకు పొడిగించినట్టు హైదరాబాద్ డీఈవో ఆర్. రోహిణి, కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ తరగతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం గతనెల 16 నుంచి 30వ తేదీ వరకు టెన్త్, ఇంటర్‌లో ప్రత్యేక ప్రవేశాలకు షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇతర వివరాల కోసం విద్యార్థులు సమీపంలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు గల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్ లేదా జిల్లా డీఈవో కార్యాలయ పక్కనే ఉన్న దూర విద్యాకేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు

అవాంతరాలు తలెత్తకుండా చూడాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-కీసర

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలని అధికారులను మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం కీసరలోని బోగారం హెూలీమేరి ఇంజినీరింగ్ కాలేజీలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ డి ఎస్ .చౌహన్ ,జిల్లా పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వా గార్గ్, అమన్ మిట్టల్‌తో కలిసి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమ వుతుందన్నారు. ఎలాంటి అవాంతరాలు తలెత్త కుండా అన్ని సదుపాయాలు అందు బాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు.. కౌంటింగ్ ప్రక్రి యకు ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సాఫీగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీసీపీ జానకి, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-శామీర్‌పేట

అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శామీర్ పేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగద్గిరిగుట్ట)లో వైస్ ప్రిన్సిపాల్ చేతన ఆధ్వర్యంలో శుక్రవారం శామీర్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎయిడ్స్ పై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డిప్యూటీ సివి ల్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ , మెడిసిన్ హాస్పిటల్ డాక్టర్ ప్రొఫెసర్ సుగుణ, డిపార్ట్మెంట్ కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ అంకుష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంటెన్షిప్ విద్యార్థులు డాక్టర్ శివ ట్యూటర్ కమ్యూనిటీ మెడిసిన్ వారు, ఐసీటీసి స్టాప్ శ్రీనివాస్ , శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప ఆలయంలో లలితా సహస్ర పారాయణం

నవతెలంగాణ-కాప్రా

కమలానగర్ అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన లలితా సహస్ర పారాయణం, అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి పారాయణం, కుంకుమార్చనలో పాలొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతియేటా అమ్మవారి పారాయణం, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయకమిటీ పేర్కొంది. అమ్మవారి పారాయణంలో ఆలయ ప్రాంగణం అత్యాధ్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త బృందం చర్లపల్లి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూమారు రెండు వేలకు పైగా భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్టు ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్ నంబూద్రీ, హరినంబూద్రీ, గురుకేశవ్ భట్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ల మధుసూదన్ రెడ్డిగురుస్వామి, కొటవెంకట్ రెడ్డి, కట్టంగుర్ షరిష్ రెడ్డి, బీబీనాయుడు, హరికిష్టారెడ్డి, శరత్ బాబులు, సైదాచారీలు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యం లో ఓటు బ్రహ్మాస్త్రం : మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-శామీర్ పేట:

ప్రజాస్వామ్యంలో ఓటు బ్రహ్మాస్త్రం అని, సమర్థుడైన నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటుహక్కు దోహదపడుతుందని శామీర్ పేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సరసం మోహన్ రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట మండలంలోని మజీద్ పూర్ గ్రామంలో గురువారం ఆయన తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ అఫ్జల్ ఖాన్, కుమ్మరి బాలరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కిష్టయ్యకు

పూడూరు ముదిరాజ్ సంఘం నాయకులు నివాళ్లు



నవతెలంగాణ-మేడ్చల్

తెలంగాణ మలిదశ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య 14వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ నీరుడి రఘు,యూత్ అధ్యక్షుడు మర్కంటీ నాగరాజు,యూత్ ఉపాధ్యక్షులు జీ.పరమేష్, నీరుడి శ్రీరామ్ లు కానిస్టేబుల్ కిష్టయ్యకు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుడైన కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించి ట్యాంకుబండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకో వాలని కోరారు. అమరుల ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. కార్యక్ర మంలో వార్డు సభ్యుడు శ్రీకాంత్,మర్రి చెట్టు శ్రీను,ప్రసాద్,పోచయ్య,వెంకట్ లచ్చు నర్సింహ, బండమీది నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం కచ్చితమైన బాధ్యత..

- డాక్టర్. వై. సంజీవ కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత పౌరులుగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడం ఖచ్చితమైన ప్రాథమిక హక్కుతో ఉన్న బాధ్యత అని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్. వై. సంజీవ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ప్రతి విషయంలో ఓపికగా, అన్ని రకాల జాగ్రత్తలు, చర్యలు తీసుకోని ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర వహించారన్నారు.. ఈ ఓట్ల పండుగను విజయవంతం చేయడానికి అహర్నిశలు అలుపెరుగని శ్రమతో విధులు నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ, ప్రభుత్వ ఉన్నత అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



కాంగ్రెస్ మలక్ పేట్ అభ్యర్థి షేక్ అక్బర్ ఫుట్ బాల్ ఆడుతున్న దృశ్యం.

నవతెలంగాణ-ఎల్బీనగర్

IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT : L.B.NAGAR
O.S.NO. 25 OF 2017

Between:
V.Shobha Rani ....Plaintiff
And
Dr.Sainath and 31 others .....Defendants

NOTICE

To
1)N.Vijay Kumar, S/o.Heeralal, C/o.Flowara Tailors, Boyapally Gate Mahabubnagar Town & District. (D-2)
2)M.Linga Murthy,S/o.Sekharaiah, R/o.Plot No.129, Adarsh Nagar Mahabubnagar Town & District.(D-4)
3)T.Venkat Reddy, S/o.Chinna Reddy, R/o.Flat No.203, Sai Nest Apartments H.No.22-43,V.V.Nagar, Dilsukhnagar, Hyderabad (D-6)
4)Mididoddi Ramadevi, w/o.Chandrasekhar, R/o.1-7-152/C/2, New Gunj Mahabubnagar Town & Dist. (D-8)
5)K.Pratap Reddy,R/o.5-1-108/1/C Vallabh Nagar Mahabubnagar Town & District-509001 (D-9)
6)Kata Ashok, s/o.Mallappa, R/o. Near Bhashyam School, Eshwar Colony Shadnagar village, Mahabubnagar district (D-10)
7)Narasimha Patel, R/o.3-8-47, Opp. Ram Mandir Mahabubnagar Town & District (D-13)
8)G.Narsimhulu, s/o.Buranna, R/o. 1-7-185/3/A8, Hanuman Nagar Mahabubnagar Town & Dist (D-18)
9)S.G.Viba, C/o.Sainath Nursing Home, 2-1-8/2/A,Raichur Road Mahabubnagar Town & Dist (D-19)
10)R.Bhaskar, s/o.Mahesh, R/o.3-13-50/4/A, Veerannapet Mahabubnagar Town & Dist (D-21)
11) Smt.Yadamma, w/o.Narayan Reddy, R/o.1-7-183/25/3, Sanjay Nagar Mahabubnagar Town & Dist (D-22)
12) Smt.Kouser, w/o. Rasheed,R/o. 1-7-183, New Gunj, Sanjay Nagar Mahabubnagar Town & Dist (D-23)
13)D.Jayamma, w/o.Yadaiah, R/o. Beside Anjaneyaswamy Temple, PremNagar Mahabubnagar Town & District (D-24)
14)K.Ambika, R/o.1-7-152/13, New Gunj, JadcherlaTown (D-25)
15) Smt.Anita, w/o.Srinivasulu, R/o. 1-7-152/13/A, New Gunj, Jedcharla (D-26)
ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డిసుధీర్ రెడ్డి తెలిపారు. ఎంతమంది ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఎల్బీనగర్‌లో గులాబీ జెండా ఎగురుతుందని పేర్కొన్నారు. శుక్రవారం తన నివా సంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివద్ధి పైన అవగాహన లేని రాజకీయ నాయకులు ఎల్బీనగర్‌లో పోటీ చేసి ఎంతోకాలంగా తాను నిర్వహిస్తున్న మార్నింగ్ వాకింగ్‌ను కూడా ఎగతాళి చేశారని విమర్శించారు. బీజేపీ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా ఎన్నికల్లో ఆ పార్టీకి మూడో స్థానమే దక్కుతుందని తెలిపారు. ఎల్బీనగర్ ప్రజలు అభివద్ధివైపే ముగ్గు చూపారని, బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కట్ట బోతున్నారని తెలిపారు. ఎల్బీనగర్ నియోజక వర్గం అభివద్ధికి తాను నిరంతరం శ్రమించానని పేర్కొన్నారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగినందుకు అధికారులను, ప్రజలను ఆయన అభినందించారు. ఎల్బీనగర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీ సీ, ఓసీ అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నందుకు అభినందనలు తెలియజేశారు. కొంత మంది వ్యక్తిగతంగా తనపై కరపత్రాలు వేసి తన ప్రతిష్టను దెబ్బ తీశారని అన్నారు. అయితే ప్రజలు వాటిని పట్టించుకోలేదని తెలి పారు. ఇండిపెండెంట్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి బకెట్ గుర్తు వస్తే దానిని ముందు వరుసలో పెట్టి తనను ఓడించడానికి కుట్ర చేశారని ఆయన ఆరోపిం చారు. తనపైన అనేక మంది అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయంగా లబ్ది పొందడానికి ప్రయత్నించారని, ప్రజలు వాటిని తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల ఇండ్లలో పోలీసులు తనిఖీ చేస్తే దానిని సుధీర్ రెడ్డి తనిఖీ చేయించారని అసత్య ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అడ్డంకులనుఎదుర్కొని ఎమ్మెల్యేగా గెలుస్తు న్నానని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని సుధీర్ రెడ్డి తెలిపారు. ఓటింగ్‌లో పాల్గొన్న ఎల్బీనగర్ ప్రజలకు సుధీర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

మధుయాష్కి గౌడ్‌కు ఓట్లు వేసిన వారికి ధన్యవాదాలు

• సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్



నవతెలంగాణ-సంతోష్ నగర్

కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్‌కు గెలుపు దిశగా భారీ మెజార్టీతో ఓట్లు వేసిన కార్యకర్తలు, సభ్యులకు పార్టీ ఎల్బీనగర్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గడచిన పదేండ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో ప్రజల పక్షాన నిటారుగా నికార్సుగా నిలబడ్డారు అని పేర్కొన్నారు.

జంతుశాస్త్ర విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో

ఎయిడ్స్‌పై అవగాహన



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రపంచ ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని హాయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ . కె . జ్యోత్స్న ప్రభ అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎయిడ్స్ వ్యాధి అనునది హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ అను రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్ వలన సోకుతుందని, దీనివల్ల శరీరానికి అంటువ్యాధులు, రోగాలతో పోరాడే శక్తి తగ్గుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. అందువల్ల ఎయిడ్స్‌పట్ల అవగాహన పెంచుకుని దాని నివారణకు కృషి చేయడం ప్రతీ ఒక్కరి సామా జిక బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ సరైన ఆహారపు అలవాట్లను కలిగి శారీరక శ్రమతో మానసిక ప్రశాంతతను కూడా కలిగి ఉండా లన్నారు. జంతుశాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి మానవుని రోగ నిరోధక వ్యవ స్థ, ఎయిడ్స్ వ్యాధి పుట్టుక, విస్తరణ, వ్యాపించే విధానాలు, నివారణ మార్గాలను గూర్చి వివరించారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకులు శ్రీ .పి విద్యాసాగర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ వాడకం వంటి దుర్వ్యసనాల వల్ల ఎయిడ్స్ వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేష్ భవాని సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్. కె . సురేష్ రెడ్డి అధ్యాపకులు యం. చెన్నోజి,ఎన్ . ఎస్ . ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరా బాద్ లోని వారి నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సరళి, ఇతరత్రా విషయాలు చర్చించారు.

నవతెలంగాణ-ఎల్‌బీనగర్



9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | డిసెంబర్ 02, 2023 | www.navatelangana.com

'హైదరాబాద్‌లో తక్కువ పోలింగ్‌కు అధికారులే కారణం'



నవతెలంగాణ-బాలానగర్ :
హైదరాబాద్ నగరంలో తక్కువ పోలింగ్ కావడానికి కారణం అధికారులే ఓటర్ స్లిప్పులు సరైన సమయానికి పంచకంపోవడం వల్లనే పోలింగ్ శాతం పడిపోయిందని జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబురావు తీవ్రంగా ఖండించారు. ఓటు వేయాలని అవేర్నెస్ సెంటర్లు ఎన్ని పెట్టినా ఓటు స్లిప్పులు అందక సగం జనం ఓటు వినియోగించుకోలేకపోయారు. చదువుకున్న వాళ్లు మొబైల్‌లో చూసుకొని ఓటు వేయగలుగుతారు. కానీ 50 సంవత్సరాలు పైబడిన వాళ్లు చాలామంది వారికి ఓటు స్లిప్పు అందక మరికొందరు ఓటు కార్డు ఉన్నగాని లిస్టులో వారి పేరు లేక జనం చాలా ఇబ్బందులకు గురయ్యారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో ఇటువంటి తప్పులు జరగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పి.కంతరజు బి.జయరామ్ ఎం.శేఖర్ బి.నరేష్ తదితరులున్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

- ప్రాజెక్టు డైరెక్టర్ కే.హైమావతి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కోఠిలోని రాష్ట్ర కార్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ కే హైమావతి, టీఎస్ ఎమ్ఎస్ఐడీసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేకర్ రెడ్డి, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మురళీధర్ కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సంచాలకులు హైమావతి మాట్లాడుతూ 1988 నుండి ప్రతి డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడానికి, హెచ్ఐవీ నివారణ, చికిత్సా, సంరక్షణ సేవలను బలోపేతం చేయడానికి ఎయిడ్స్ బారినపడి మరణించినవారి జ్ఞాపకార్థం ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో దాదాపు 1,58,974 మంది హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో జీవిస్తున్నట్లు అంచనా వేయబడిందన్నారు. వయోజన జనాభాలో 0.45% ప్రవ్యాప్తి రేటుతో భారతదేశ సగటు కన్నా రెట్టింపు ఉండటం కొంచెం ఆందోళన కలిగించే విషయంగా పరిగణించాలన్నారు, వీరిలో పురుషులు 84,849 మంది, మహిళలు 74,125 మంది ఉన్నారు. 2021లో, దాదాపు 1,947 మందికి కొత్తగా హెచ్ఐవీ సోకగా దాదాపు 2,369 మంది వ్యక్తులు ఎయిడ్స్-సంబంధిత కారణాల వల్ల మరణించారని వివరించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ పై ప్రజలలో అవగాహన కల్పించడానికి, అల్ ఇండియా రేడియో, ప్రైవేట్ ఎఫ్. ఎం. చాన్నాళ్ళ ద్వారా, జింగిల్స్‌ను, ప్రైవేట్ టీవీ చాన్నాళ్ళలో వీడియో స్పాట్స్, ఆటో రిక్షాలపై ప్రచార సమాచారం ప్రదర్శించడం, బస్ స్టాంచులు, ఇతర రద్దీ ప్రదేశాలలో హోర్డింగులు ఏర్పాటు చేయడం, రైల్వే స్టేషన్లలో పాల్ బోర్డ్స్ ఏర్పాటుచేయడం, బస్ షెల్టర్లపై బ్రాండింగ్ చేయడం. 30 లక్షల నుండి సంక్షిప్త సమాచారాన్ని వాట్సప్ మెసేజీలు చేరవేయడం. హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో, మాల్స్ నందు ఫ్లాష్ మాబ్స్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. టి.జ.యస్. జి.ఓ.ల ద్వారా బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్లలో, జూ పార్క్ ఆవరణలో జీ.ఇ.సీ స్టాల్స్ ఏర్పాటుచేసి, ప్రజలలో విస్తృతంగా హెచ్ఐవీ వ్యాపించే మార్గాలు, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించబ డుతున్నదని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేకర్ రెడ్డి మాట్లాడుతూ.. హెచ్ఐవీ సోకిన వ్యక్తుల పట్ల చిన్నచూపు, వివక్ష చూపకుండా వారితో సహానుభూతితో మెలగాలని కోరారు. అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. యన్. మురళీధర్ మాట్లాడుతూ కమ్యూనిటీలు సాధించిన విజయాలకు అభినందనలు తెలుపుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్‌ని అంతం చేయడంలో వారి నాయకత్వ పాత్రలకు పూర్తి మద్దతుకు సహకరించాలని కోరారు. ఈకార్య క్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిచే హెచ్ఐవీ నివారణ, నియంత్రణ కొరకు పాటుపడి హెచ్ఐవీ రహిత తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆవరణలో క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమాన్ని నిర్వహించి ఎయిడ్స్ సంబంధిత వ్యాధులతో మరణించిన వారి ఆత్మశాంతికై శ్రద్ధాంజలి ఘటించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారులు, సిబ్బంది, భాగస్వాములు ప్రభుత్వేతర సంస్థలు కమ్యూనిటీ ఆధారిత సంస్థలు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం గోడ పత్రిక ఆవిష్కరణ

- 9న అన్నవరం సత్యనారాయణ స్వామివారి కళ్యాణోత్సవం



నవతెలంగాణ-అంబర్‌పేట:
శ్రీ ఆంజనేయ సేవా సమితి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 9న అన్నవరం సత్యనారాయణ స్వామివారి కళ్యాణోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు సమితి సంయోజకులు డీఆర్ఎస్ నరేంద్ర తెలిపారు. నింబోలిఅడ్డలోని శ్రీ సరస్వతీ శిశు మందిరంలో గణపతి హోమం అనంతరం ఉత్సవానికి సంబంధించిన గోడ పత్రికను బీజేపీ సెంట్రల్ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతంరావు కాచీగూడ, నల్లకుంట డివిజన్ కార్పోరేటర్లు ఉమారమేశ్ యాదవ్, అమృతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతం రావు మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా శ్రీ ఆంజనేయ సేవా సమితి సభ్యులు సమాజంలో ఆధ్యాత్మిక భావాల జాగృతి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నేడు ప్రతీ ఒక్కరు బీజీజీవితాలతో గడుపుతూ మానసికంగా ఆందోళన పాలవుతున్నారని అందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అంబర్ పేట బీజేపీ కన్వినర్ శ్యాంరాజ్, సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షులు రమేశ్ యాదవ్ తో పాటు బీజేపీ నేతలు ఆనంద్ గౌడ్ అచ్చని మహేశ్, చుక్కా జగన్ శ్రీ ఆంజనేయ సేవా సమితి కార్యవర్గ సభ్యులు జాటోతు పవన్, గుండగోని నరేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అందంగా..మరింత ఫిట్‌గా!

- సర్వ రోగనివారిణి యోగాసనాలు
- చిన్నారుల నుంచి పెద్దల వరకు ఆసక్తి

నవతెలంగాణ-చైతన్యపురి
మారిన జీవనశైలి..ఆహారపు అలవాట్లకు తోడు.. ఉరుకుల పరుగుల జీవితం.., టార్గెట్ల పూర్తి కోసం నిత్యం పని ఒత్తిడి.. వెరసి చిన్నపెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిళ్లకు గురవుతున్నారు. చిన్న తనంలోనే మధుమేహం, హైపర్ టెన్షన్, అధిక బరువు, గుండెపోటు వంటి పెద్ద జబ్బుల బారిన పడుతున్నారు. ఆరోగ్య పరంగానే కాదు ఆర్థికంగానూ తీవ్రంగా నష్టపోతున్నారు. తీవ్ర మైన ఒత్తిళ్లు, జబ్బుల భారీ నుంచి చిన్నపాటి యోగా చిట్కాల ద్వారా ఉపశమనం పొందొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యంతో పాటు ఒత్తిళ్లను జయించి, శరీర ఆకృతిని మెరుగ్నపర్చుకోవచ్చని ప్రకటిస్తున్నారు.

యోగా ప్రా ముఖ్యతపై ప్రత్యేక కథనం!

మానసిక ఉల్లాసం..శారీరక దృఢత్వంః మానసికంగా పరిపక్వత చెందడానికి ప్రాణామాయాలు ఎంతగానో తోడ్పడుతాయి. శ్వాస నియంత్రణకు అనులోమ, విలోమ ప్రాణాయామా, పసిరిక ప్రాణాయామా, కఫాలబాది, సుఖ ప్రాణాయామా, శ్వాసను బంధించే కుంబక ప్రాణాయామాలు మానసిక పరిపక్వతకు, ఏకాగ్రతకు ప్రశాంతతకు ఎంతో తోడ్పడుతాయి. శారీరక పట్నుత్వానికి అనారోగ్య సమస్యలను దూరం చేసుకునేందుకు వ్యాయామాలు, సూర్యనమస్కాలు, ఆసనాలు, దేహంలోని గ్రంధులను ఉత్తేజం చేసి హార్మన్లను నియంత్రించి, ఆరోగ్య రక్షణకు వ్యాధి నిరోధక శక్తికి ఎంతో తోడ్పడుతాయి. ప్రాణాయామాలు, వ్యాయామాలు పిల్లల్లో ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని వృద్ధి చేస్తాయి. సూర్యనమస్కారాలు, ఆసనాలు యువతకు శారీరక ధృడత్వానికి ఉపయోగపడుతాయి. సరళ వ్యాయామాలు, తేలికపాటి ప్రాణాయామాలు, ధ్యానం గ్రంధుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. ఆధ్యాత్మిక అభివృద్ధికి, స్యాధనకు, ప్రకృతి ద్వారా పొందే పంచభూత తత్వాలను శరీరం గ్రహించడానికి క్రియా యోగ సాధన ముందుకు తీసుకెళ్తుండటంతో ప్రజలు సంప్రదాయ ఈ యోగాసనాల వైపు దృష్టిసారిస్తున్నారు. వీటిలో శిక్షణ పొందేందుకు ఆసక్తి చూపుతుండటంతో యోగ శిక్షణ కేంద్రాలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఏర్ప డింది. యోగ గురువులకు ఇది మంచి ఉపాధి అవకాశంగా మారింది.

20 ఏళ్లుగా యోగాలో శిక్షణ ఇస్తున్నాః ఇస్మాయిల్ గురూజీ

మాది నల్లగొండ జిల్లా నేరు డుచర్ల గ్రామం. మొదట్లో నేను చాలా వీక్‌గా ఉండేవాడిని. ఆట ల్లోనే కాదు చదువులోనే వెనుకబడి పోయేవాడిని. శారీరక, మానసిక వృద్ధికి యోగా సనాలు ఉపయోగ పడుతాయని కొంత మంది చెప్పడంతో వాటిని నేర్చుకున్నా. 2002 నుంచి మఠపల్లిలోని భిక్షమయ్య గురూజీ వద్ద శిక్షణ పొందాను. నల్లగొండ, విజయవాడ, శ్రీకాకుళం, హైదరాబాద్ సహా దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ 300 పైగా శిక్షణ శిబిరాలు నిర్వహించారు. ఇప్పటి వరకు 60 వేల మంది నా వద్దే శిక్షణ పొందారు. యోగాసానాలనే ఉపాధి అవకాశంగా మార్చుకున్నా. అనారోగ్యం అనేది ఏనాడు దరి చేరలేదు. యోగలో నేను అందించిన సేవలకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి స్వధర్మయోగి, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ నుంచి సేవారత్న, ఆంధ్ర సారస్వత పరిషత్ నుంచి యోగ రత్న అవార్డు కూడా వరించింది.



కౌంటింగ్ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండండి

- అభ్యర్థులకు భట్టి విజ్ఞప్తి
- ఓటర్లకు కృతజ్ఞతలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యేవరకు కాంగ్రెస్ అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ప్రజలు మార్పు కోసం తీసుకున్న నిర్ణయాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ హస్తం గుర్తుపై భారీగా ఓట్లేసిన ప్రజలకు, అందుకు సహకరించిన మీడియాకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. అభిమానంతో ప్రజలు తమ పార్టీ పక్షాన నిలిచారని తెలిపారు. ఎన్నో సర్వే సంస్థలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రకటించాయని గుర్తు చేశారు. ఆపద్ధర్మ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నదని విమర్శించారు. అసైన్డ్ భూములను ధరణిలో తప్పుడుగా నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం వేరే వ్యక్తుల పేర్ల మీదకు మార్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని వాపోయారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేసిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని తెలిపారు. పనులు పూర్తి కాకుండానే కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ఒక ప్రభుత్వం నుంచి మరొక ప్రభుత్వం మారుతున్న క్రమంలో ఇష్టారాజ్యం వ్యవహరించకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్రంలో గత ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ధర్మపురి, హుజూర్‌నగర్, మంచిర్యాల, ఇబ్రహీంపట్నం, తుంగతుర్తిలో ఇబ్బందులు నెలకొన్నాయని తెలిపారు. ప్రస్తుతం కోర్టుల్లో కేసులు కూడా ఇంకా నడుస్తున్నాయని వివరించారు.అందువల్ల కౌంటింగ్ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మధుయాష్కీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌ను వీడుతున్నారని ఎద్దేవా చేశారు. అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. తమకు గెలుపుపై పక్కా సమాచారం అందిందన్నారు. ధరణిలో రాత్రికి రాత్రి భూముల పేర్లు మార్చుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు సబ్సిడీలు ఇవ్వకుండా రైతు బంధు డబ్బులు రూ. 5వేల కోట్లను దారి మళ్లించేందుకు కేసీఆర్ పావులు కదుపుతున్నట్టు విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై కల్వకుంట్ల కుటుంబాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. సోదరి కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన అవినీతి సొమ్ముపై కూడా విచారణ జరిపిస్తామని వివరించారు. అవినీతికి సహకరించిన అధికారులను జైలుకు పంపడం ఖాయమన్నారు.ఉద్యమ పార్టీ అని చెప్పుకునే బీఆర్ఎస్‌కు ఇన్ని కోట్ల రూపాయలు ఎక్కడివని ప్రశ్నించారు. బీజేపీకి కూడా స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయో ప్రజలు గమనించాలని కోరారు.

తగ్గిన ఓటింగ్ శాతంతో.. ఎవరికి నష్టం.?

- ఓటింగ్ సరళిపై పార్టీల ధీమా
- సామాజిక తరగతుల ఓటింగ్‌పై లెక్కలు
- అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్..

నవతెలంగాణ -మిర్యాలగూడ

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2018 ఎన్నికల కంటే పోలింగ్ శాతం తగ్గింది. మునుగోడు, తుంగతుర్తి మినహా మిగిలిన పది స్థానాల్లో గతంతో పోల్చితే ఒకటి, రెండు శాతం ఓట్ల శాతం తగ్గింది. గతంలో కంటే ఓట్లు తక్కువ నమోదు కావడంతో ఏ పార్టీకి నష్టం కలుగుతుందోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఎన్నికల్లో అత్యల్పంగా సూర్యాపేటలో 79.95శాతం పోలింగ్ నమోదయింది. 2018లో 87.08 శాతం ఓట్లు నమోదు కాగా, 7.13శాతం ఓట్లు తక్కువగా పడ్డాయి.

మునుగోడులో అత్యధికంగా 91.51శాతం పోలింగ్ నమోదుకాగా, గతంలో 91.30శాతం నమోదు అయింది. గతంతో పోలిస్తే 0.21 శాతం అధికంగా ఓటు నమోదు అయ్యాయి. తుంగతుర్తి నియోజకవర్గంలో 2018లో 86.33శాతం ఓటు నమోదు కాగా ఎన్నికల్లో 87.51 శాతం నమోదయింది. అంటే గతంలో కంటే 1.18 శాతం అధికంగా ఓట్లు నమోదయ్యాయి. కాగా, సామాజిక వర్గాల వారీగా తమ పార్టీకి నమోదైన ఓట్లను అంచనాలు వేసుకుంటూ గెలుపోటములు నిర్ణయించుకుంటున్నారు. తగ్గిన ఓట్లు అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ద.మ.రైల్వేకు రెండు అవార్డులు

- హర్షం వ్యక్తంచేసిన జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సివిల్ ఇంజనీరింగ్, నిర్మాణ రంగాల్లో రెండు పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్స్-2023 అవార్డుల్ని దక్షిణ మధ్య రైల్వే గెలుచుకుంది. 2022-23లో సాధించిన ప్రగతికి గుర్తుగా ఈ అవార్డుల్ని అందచేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 15న ఢిల్లీలో జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ఆ శాఖ సహాయ మంత్రి రావు సాహెబ్ చేతుల మీదుగా ఈ అవార్డుల్ని అందుకోనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే గతేడాది రైలు నెట్‌వర్క్‌కు 383 కిమీలను జోడించడంతో ఈ అవార్డులకు ఎంపిక జరిగిందని తెలిపారు.

తుఫాన్‌పై సమీక్ష

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మిచాంగ్' తుఫాను పరిస్థితిపై దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ అర్ ధనుంజయులు సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాను పరిస్థితుల దృష్ట్యా పాటించాల్సిన జాగ్రత్తలపై విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్ల లోని వివిధ విభాగాల ముఖ్య అధికారులతో మాట్లాడారు. అవసరమైన భద్రత, రక్షణ ఏర్పాట్ల చర్యల్ని వేగవంతం చేయాలన్నారు. నిరంతర పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ట్రాక్‌లపై పెట్రోలింగ్, బ్రిడ్జీల వద్ద వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు.

ప్రయాణికులకు సూచన

ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని దక్షిణ కోస్తా ప్రాంతంలో తుఫాను వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, వచ్చే రెండ్రోజుల్లో ఆ ప్రాంతాల్లోని రైలు సర్వీసుల ప్రణాళికల్లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. తీర ప్రాంతాల్లోలో భారీ వర్షాలు, వేగంగా వీచే గాలులు ప్రభావంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ రూట్లలోని రైళ్లను రీషెడ్యూల్ చేయడం లేదా పాక్షికంగా రద్దు చేయబడతాయని వివరించారు. రైలు ప్రయాణీకులు సహకరించాలని కోరారు.

10న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

- వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పథకం ఈనెల 10న రాతపరీక్ష జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాల్‌టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. యూజర్‌ఐడీ, పాస్‌వర్డ్‌తో హాల్‌టికెట్లను https//bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సాగర్ ప్రాజెక్టు ఘటన వెనుక కుట్రను ఛేదించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై జగన్ ప్రభుత్వ చర్య వెనుక దాగిన రాజకీయ కుట్రను ఛేదించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. శత్రురాజ్యం పైకి సేనలతో దండయాత్ర చేసినట్టుగా ఏపీ ప్రభుత్వం పోలీసులతో సాగర్ ప్రాజెక్టుపై ఉన్న కెమెరాలను ధ్వంసం చేయించి 13 గేట్ల వరకు మాదేనని ఆధీనంలోకి తీసుకోవడం క్షమించరాని విషయమన్నారు. జీవో ప్రకారం కృష్ణా నదిలో నీటివాటా ఎంత అనేది స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు.

వివాదాలు తలెత్తినప్పుడు కృష్ణా రివర్ బోర్డు కమిటీకి ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటారని అన్నారు. కానీ, నిబంధనలను అతిక్రమించి ఏపీ ప్రభుత్వం తీసుకున్న చర్యల వెనుక మర్మమేంటనేది ప్రజలు గ్రహించాలన్నారు. త్వరలో ఏపీలో భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా రాజకీయ నాటకానికి తెరలేపినట్టుగా భావించాల్సి వస్తుందన్నారు. భారీ సంఖ్యలో ఏపీ పోలీసులు ప్రాజెక్టుపై దాడి చేస్తే కనీసం తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోకుండా నిద్ర నటించిందని విమర్శించారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. కేంద్రం ఆధీనంలోని రివర్‌బోర్డు సభ్యులు సైతం చోద్యం చూడటం వెనుక బీజేపీ హస్తం కూడా ఉన్నట్టు అనుమానించాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 145 టీఎంసీల నీరు మాత్రమే ఉండగా.. అందులో 130 టీఎంసీల కనిష్ట నీటిమట్టంగా నిల్వ ఉంచాల్సి ఉందన్నారు. మిగతా 15టీఎంసీల నీటిని మంచినీటి అవసరాలకు రెండు రాష్ట్రాల ప్రజలు వినియోగించుకోవాల్సి ఉందన్నారు. వచ్చే ఏడాది వరకు ఇదే నీటిని వాడుకోవాల్సి ఉన్నందున నీటి వినియోగంపై ఆచితూచి వ్యవహరించాల్సి ఉండాల్సిందిపోయి రాజకీయ ప్రయోజనాల కోసం నీటి మంటలు సృష్టించడం మంచిది కాదన్నారు. ప్రాజెక్టుల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు వ్యవహరించాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు డబ్బికార్ మల్లేష్, జగదీశ్‌చంద్ర, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

సచివాలయంలో విజయవంతంగా ప్లాస్టిక్ నిషేధం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణానికి ప్రమాదంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని సచివాలయం ప్రాంగణంలో నిషేధించడంలో విజయం సాధించామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చెప్పారు. సహకరించిన అధికారులను, సిబ్బందిని అభినందించారు. మూడో తేదీ నాటికి పూర్తిస్థాయిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ప్రదేశంగా సచివాలయం మారబోతున్నదన్నారు. శుక్రవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ అన్ని హెచ్‌ఓడీలలో స్టీల్, పింగాణీ, క్లాత్, జూట్ వస్తువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. పలు సూచనలు చేశారు. గతంలో సచివాలయ ప్రాంగణంలో ప్రతి రోజు మూడు వేలకు పైగా సింగిల్ యూజ్ వాటర్ బాటిల్స్ వినియోగించే వారనీ, దాన్ని రెండు వందలలోపు వరకు తగ్గించగలిగామని సీఎస్ పేర్కొన్నారు. సచివాలయం ఆవరణలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 32 ఆక్వాగార్డు వాటర్ డిస్పెన్సర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. సచివాలయంలోని రోజువారీ వ్యర్థపదార్థాలను రీసైక్లింగ్ చేసి వినియోగదారులకు ఉపయోగపడే ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. సచివాలయ ప్రాంగణాన్ని జీరో వేస్ట్ క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషిచేయాలనీ, గ్రీన్ కియాస్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

సర్వత్రా ఉత్కంఠ

- పోలింగ్ సరళిపై నాయకుల లెక్కలు
- అందరి దృష్టి బాన్సువాడపైనే !

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో 68.5శాతం పోలింగ్ నమోదయ్యింది. పోలింగ్ సరళిపై ఉమ్మడి నిజామాబాద్‌లో అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ఫలితాలు ఆదివారం వెలువడనుండడంతో అంతటా ఉత్కంఠ నెలకొంది. తమకు ఎన్ని ఓట్లు వచ్చాయోనని అభ్యర్థులు బేరీజు వేసుకుంటూ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఓటర్లు వారి మనసులో మాట చెప్పకుండా వారు ఎవరికి ఓటు వేయాలనుకున్నారో వారికే ఓటు వేసి తమ పని తాము కానిచ్చారు. ఓటర్లు మీ పార్టీకే ఓటు వేసామంటూ చెబుతున్నా నాయకులు నమ్మలేని పరిస్థితి ఎదురైంది. నాయకులు పైకి గంభీరంగా ఉన్న లోలోపల మదన పడుతూనే ఉన్నారు. ముఖ్యంగా బోధన్ నియోజకవర్గంలో ఎస్సీ, బిసి, మైనార్టీ ఓట్లే అభ్యర్థి విజయానికి కీలకం. ప్రభుత్వం తీరుపై ఓటర్లు వ్యతిరేకత కలిగి ఉండడంతో బీఆర్ఎస్ పార్టీకి ఆశించినంత ఓట్లు పడలేదని ప్రచారం కొనసాగింది. ఎక్కడ చూసినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ పార్టీలకు ఎన్ని ఓట్లు వచ్చాయంటూ టెన్షన్ పడే సందర్భాలు కనపడ్డాయి. బిజెపి ప్రచారం జోరుగా సాగినా మూడో స్థానానికి పరిమితం అయ్యే ఉన్నట్టు సమాచారం. అందరి దృష్టి బాన్సువాడ నియోజకవర్గం పైనే కేంద్రీకృతమైంది. అభివృద్ధి, సంక్షేమం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి అనుకూలంగా ఉన్నా మార్పు, కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే వాదన కాంగ్రెస్‌కు కలిసి వస్తుందా అన్న చర్చ నడుస్తోంది. ఇరువురు అభ్యర్థులు గెలుపు ధీమాలో ఉన్నారు. ఇక్కడ ఎవరు గెలిచినా రెండు మూడు వేల ఓట్ల తేడాతోనే గెలిచే అవకాశాలున్నాయి.

మార్పు కోరిన ఓటరు

- ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో వారికి ఎదురుగాలి తప్పదా?
- కొడంగల్ కాంగ్రెస్‌కే..
- ఈవీఎంల వద్ద గట్టి భద్రత

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రభుత్వ వ్యతిరేకత.. అభ్యర్థుల వైఖరి ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికార పార్టీ నాయకులు ఎంత ప్రచారం చేసినా.. ప్రజల చెవికి ఎక్కలేదని నిన్నటి పోలింగ్ సరళిని బట్టి వ్యక్తమవుతోంది. పోలింగ్ తీరుపై విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం ఎదురుగాలి తప్పేలా లేదన్న అభిప్రాయం వ్యక్తపరిచారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టించారని చర్చ నడుస్తోంది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో అలంపూర్, అచ్చంపేట నియోజకవర్గాలను ఎస్సీలకు కేటాయించారు. అచ్చంపేటలో ప్రభుత్వ వ్యతిరేకతతోపాటు గువ్వల తీరు బాగా లేదనే చర్చ ఆ పార్టీలోనే ఉంది.అలంపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి గతంలో ఓడిన సానుభూతి ఉంది. అదే పనిచేసే అవకాశం ఉందని, ఓటర్లు ఆ అభిప్రాయాన్ని పోలింగ్ రూపంలో తెలియజేశారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చడం కూడా వ్యతిరేకత ఉండొచ్చని విశ్లేషకులు అంటున్నారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై అనేక ఆరోపణలు ఉన్నా అక్కడ టఫ్‌ఫైట్ నడిచిందని తెలుస్తోంది. వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిపైనా అనేక ఆరోపణలు ఉన్నాయి.

అయినా ఓటర్లు నీరంజన్‌రెడ్డి వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థికి చిన్నారెడ్డి సహకరించకపోవడం వల్ల ఓట్లు భారీగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆ పార్టీ నేతల్లో ఉంది. కల్వకుర్తి, అచ్చంపేట, అలంపూర్, కొల్లాపూర్, మక్తల్, కొడంగల్ నియోజకవర్గాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. వనపర్తి గద్వాల, నారాయణపేట జడ్చర్లలో ఎవరు గెలిచినా తక్కువ ఓట్లతో బయట పడతారు.

నారాయణపేట, దేవరకద్ర, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొంది. ఏదేమైనా బీఆర్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఈవీఎంల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేశారు.

నర్సింగ్‌రావు నిబద్ధత కలిగిన జర్నలిస్టు..

- ఆయన మృతితో ధర్నాచౌక్ చిన్నబోయింది
- జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం
- సంతాప సభలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీనియర్ జర్నలిస్టు ఎర్రం నర్సింగ్‌రావు తన వృత్తిని నిబద్ధతతో నిర్వహించారని పలువురు వక్తలు గుర్తుచేశారు. టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య అధ్యక్షతన నర్సింగ్‌రావు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 'ఆయన మృతి కుటుంబానికే కాదు..జర్నలిస్టుల లోకానికి కూడా తీరని లోట'ని గుర్తుచేసుకున్నారు.25ఏండ్లుగా జర్నలిజం వృత్తిలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని వివరించారు. సమాజ హితం కోసం కలం, గళం అనే నమ్మకంతో నికరంగా పనిచేశారన్నారు.తెలంగాణ టాడీ టాపర్స్ కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ మాట్లాడుతూ ధర్నాలు, ఆందోళనలు, పోరాటాలు ఎక్కువగా బాధిత వర్గాలకు చెందిన వారే చేస్తారనీ, ఆ వర్గానికి చెందిన నర్సింగ్‌రావు ధర్నా చౌక్‌లో ఉండటం వల్ల వారి వార్తలను అద్భుతంగా రాశారని చెప్పారు. నమ్మిన విలువల కోసం పని చేసే వ్యక్తిత్వమే ఆయనకు పేరు తెచ్చిపెట్టిందన్నారు. ప్రజల కోసం సమాజం కోసం పనిచేస్తున్న వారి పట్ల సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుందన్నారు. జర్నలిస్టులను అందరూ అవసరాలకు తమ ఎదుగుదల కోసం వాడుకుంటున్నారన్నారు. దుర్భరమైన వారి బతుకులను ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. జర్నలిస్టులకు ఫించన్ చనిపోతే రూ.5లక్షల ఆర్థిక సాయం, ఇండ్ల స్థలాలు తదితర హక్కుల కోసం జర్నలిస్టు సంఘాలు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరముందని నొక్కిచెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పత్రికలకు ఇచ్చే ప్రకటనల ఆదాయంలో ఒకటి నుంచి రెండు శాతం జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్‌కు అందేలా నిర్ణయాన్ని తీసుకునేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. అప్పుడు ఎవరిపైనా జర్నలిస్టులు ఆధారపడాల్సిన అవసం ముండ దన్నారు. హైదరాబాద్‌లో జర్నలిస్టుల ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కలిసి ముందుకు పోవాలన్నారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, ఎన్ఏజే జాతీయ నాయకులు ఏ అమరయ్య మాట్లాడుతూ కార్పొరైటేజేషన్ ప్రభావం జర్నలిజం వృత్తిపై కూడా ప్రభలంగా ఉందన్నారు. జర్నలిస్టుల సేవలు కావాలి కానీ..వారి సేవలు అవసరం లేదన్నట్టుగా యాజమాన్యాలు ఉంటున్నాయని వివరించారు. వీరి సంక్షేమం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య మాట్లాడుతూ నర్సింగ్‌రావు జీవితం జర్నలిజం కుటుంబంలో తెరిచిన పుస్తక మన్నారు .ఆయన మరణం జర్నలిస్టుల లోకం జీర్ణించుకోలేక పోతున్నదన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకు నేందుకు ఫెడరేషన్ పరంగానే కాకుండా ప్రభుత్వం నుంచి సాయాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో నర్సింగ్‌రావు కూతురు రూప,ఐఎఫ్‌టీయూ కార్యదర్శి ఎస్ఎల్‌పద్మ,ఎన్ఏజే సెక్రటరీ జనరల్ కొండయ్య, హెచ్‌యూజేఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి అరుణ్‌కుమార్, బి జగదీశ్వర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు పిల్లి రాంచందర్, ఈ చంద్రశేఖర్, గుడిగ రఘు, కార్యవర్గ సభ్యులు బీవీఎన్ పద్మరాజు, మూర్తి తదితరులు ప్రసంగించారు.

మంత్రి ఈశ్వర్‌పై ఎలక్షన్ కేసు కొట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర హైకోర్టులో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఊరట లభించింది. జగిత్యాల జిల్లా ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికలు చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. 2018లో జరిగిన ఎన్నికల్లో ఈశ్వర్ 441 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వీవీ ప్యాట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయనీ, ఫలితంగా కొప్పుల ఈశ్వర్ ఎన్నికైనట్టుగా అధికారులు ప్రకటించడం చెల్లదని కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ చేస్తున్న అభియోగాలకు ఆధారాలు చూపలేదని జస్టిస్ లక్ష్మణ్ శుక్రవారం తీర్పు చెప్పారు. గత ఎన్నికల్లో కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం నుంచి మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేసి కేవలం 441 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌పై గెలిచారు. దీంతో వీవీ ప్యాట్ల ఓట్ల లెక్కింపు వ్యవహారంపై పిటిషనర్ వాదనలకు ఆధారాలు లేవని తీర్పులో పేర్కొన్నారు.

టూరిజం కార్పొరేషన్ ఎండీ సస్పెన్షన్‌పై స్టేకు నిరాకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి తిరుమల వెళ్లారనే ఫిర్యాదు ఆధారంగా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ బి.మనోహర్‌రావును సస్పెండ్ చేస్తూ ఎన్నికల సంఘం అధికారులు తీసుకున్న నిర్ణయం అమలు నిలిపివేతకు హైకోర్టు నిరాకరించింది. స్టే జారీ చేయలేమని ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ చెప్పింది. టూరిజం కార్పొరేషన్ ద్వారా తిరుమల దర్శనంటిక్కెట్ల సంఖ్య పెంపు గురించి చర్చించే నిమిత్తం తిరుమల వెళ్లారనీ, మంత్రికి ప్రొటోకాల్ నిమిత్తం వెళ్లలేదని ఎండీ లాయర్ చెప్పారు. తిరుమల అధికారులతో నిర్వహించిన సమావేశం వివరాలను అందజేయాలని టూరిజం ముఖ్య కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు విచారణను డిసెంబర్ 4కి వాయిదా వేసింది.

ఇద్దరు ఉద్యోగులకు నాన్‌బెయిలబుల్ వారెంట్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టు ఆదేశాలను పట్టించుకోని శామీర్‌పేట ఎంపీడీవో, మజీద్‌పురా విలేజ్ సెక్రటరీలకు హైకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఎస్‌బీడబ్ల్యూపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్పీని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీ సెక్రటరీపై జనవరి 23న ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోలేదంటూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మండలం మజీద్‌పూర్‌కు చెందిన అశోక్‌రెడ్డి పిల్ దాఖలు చేశారు. గతంలో ఆదేశిస్తే అధికారులు రిపోర్టు ఇవ్వలేదు. ఆ తర్వాత జరిగిన విచారణలో శామీర్‌పేట ఎంపీడీవో, మజీద్‌పురా విలేజ్ సెక్రటరీలు స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఇద్దరూ విచారణకు హాజరు కాకపోవడంతో నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేసింది. గత జూన్‌లో ఆదేశిస్తే వివరాలు ఇవ్వకపోగా ఇప్పుడు నవంబర్ 30న ఎన్నికలను కారణంగా చెబుతున్నారని పిటిషనర్లను ప్రశ్నించింది.

సస్పెండ్ చేయాలని ఆదేశిస్తే దారికి వచ్చేవారని వ్యాఖ్యానించింది. ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలకు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.

వాటర్ బూస్ట్ రేంజ్ ఉత్పత్తులను లాంచ్ చేసిన సింపుల్ స్కిన్ కేర్

నవతెలంగాణ - హైదరాబాద్



వినియోగదారులకు అద్భుతమైన, నాణ్యమైన ఉత్పత్తులను అందించా లనే ఉద్దేశంతో ఏర్పడిందే సింపుల్ స్కిన్ కేర్. ఇప్పటికే ఎన్నో రకాల అద్భుత మైన ఉత్పత్తులను అందించిన సింపుల్ స్కిన్ కేర్ తాజాగా వాటర్ బూస్ట్ రేంజ్ ఉత్పత్తులను లాంచ్ చేసింది. ఇవి సంక్లిష్టమైన, స్నేహపూర్వక చర్మ సంరక్షణను అందిస్తాయి. ఇవి రోజంతా మీ చర్మానికి స్థిరమైన హైడ్రేషన్‌ను అందిస్తాయి. ఈ రేంజ్ లో మొత్తం శ్రేణి 4 ఉత్పత్తులు ఉన్నాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయని పరీక్షల్లో నిరూపించబడ్డాయి, ఆమోదించబడ్డాయి కూడా. మరోవైపు ఇవి కళ్లకు కూడా ఎలాంటి హాని కల్గించవు. అంతేకాకుండా సున్నితమైన చర్మసౌందర్యం కలిగిన వినియోగదారులకు, హైపోఅలెర్జెనిక్, నాన్-కామెడోజెనిక్‌లకు కూడా అనుకూలంగా ఉంటాయి. ఈ ఉత్పత్తులు శాకాహారులకు అనుకూలంగా ఉంటాయి. ఇందులో ఎలాంటి జంతు సంబంధమైన ఉత్పత్తుల్ని ఉపయోగించలేదని పీఈటీఏ ధృవీకరించింది. ఇందులో హానికారక రంగులు, పెర్ఫ్యూమ్, ఆల్కహాల్ మరియు కఠినమైన రసాయనాలు లేదా పారాబెన్‌లు లేవు. సింపుల్ వాటర్ బూస్ట్ మైకెల్లార్ ఫేషియల్ జెల్ వాష్ ఇది సింపుల్ యొక్క వాటర్ బూస్ట్ మైకెల్లార్ ఫేషియల్ వాష్ మేకప్. ముఖంపై ఉన్న మురికి, ఇతర మలినాలను పూర్తిగా కడిగి, చర్మాన్ని శుభ్రంగా, తాజాగా, హైడ్రేటెడ్ గా మార్చి పునరుజ్జీవం అయ్యేలా చేస్తుంది. మాగ్నెట్ పెంటావిటిన్‌తో మికెల్లార్ జెల్ వాష్ మీకు మంచుతో కూడిన హైడ్రేటెడ్ చర్మాన్ని అందించడంలో సహాయపడుతుంది.

కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలర్స్ కొత్త కలెక్షన్ ప్రదర్శన

నవతెలంగాణ - హైదరాబాద్

సి. కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలర్స్ గుంటూరులోని తమ విశ్వసనీయ ఖాతాదారుల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన, అత్యంత ఆకర్షణీయమైన ఆభరణాలతో మూడు రోజుల పాటు ప్రత్యేకమైన ఆభరణాల విక్రయాన్ని డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 3, 2023 వరకు అందిస్తుంది. ద కాపిటల్ హెరిటల్, గుంటూరు వద్ద సాంప్రదాయ, సమకాలీన క్రియేషన్స్ విలక్షణమైన కలెక్షన్ అందిస్తుంది. ఈ ఎగ్జిబిషన్ ను పెద కూర పాడు నియోజకవర్గం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నంబూరు వసంత కుమారి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం. గిరిధర్రావు భార్య మద్దాలి పూర్ణిమ చేతుల మీదుగా ప్రారంభించారు. సి.కృష్ణయ్య చెట్టి గ్రూప్ ఆఫ్ జ్యువెలర్స్ నుండి వచ్చిన ఆభరణాల కలెక్షన్ చక్కటి వజ్రాలతో పాటుగా సిట్రైన్, ముత్యాలు, అమెథిస్ట్, కెంపులు వంటి అరుదైన రత్నాలతో అలంకారమైన డిజైన్లతో చక్కదనం, క్లాసిక్ శైలిని అందిస్తాయి.

ఎస్ఏఐసీ మోటార్, జేఎస్ డబ్ల్యు గ్రూప్ వ్యూహాత్మక ఒప్పందం

నవతెలంగాణ - హైదరాబాద్

ఎస్ఏఐసీ మోటార్ అనేది దాదాపు 110 బిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం, 100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్న గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ. విభిన్న వ్యాపారాలలో 23 బిలియన్ డాలర్ల ఆదాయాలతో భారతదేశపు ప్రముఖ ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటైన జేఎస్ డబ్ల్యు గ్రూప్ వ్యూహాత్మక జాయింట్ వెంచర్ కి ప్రవేశించాయి. భారతదేశంలో ఎంజీ మోటార్ ట్రాన్స్‌ఫర్మేషన్, వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజీ కార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్, ఎస్ఏఐసి, పార్థ జిందాల్, జేఎస్ డబ్ల్యు గ్రూప్, షేర్ హోల్డర్ ఒప్పందం, షేర్ కొనుగోలు, షేర్ సబ్‌స్క్రిప్షన్ ఒప్పందంపై సంతకం చేశారు. ఎస్ఏఐసీ మోటార్, జేఎస్ డబ్ల్యు గ్రూప్ ఆటోమొబైల్స్, కొత్త టెక్నాలజీ రంగంలో వనరులను ఒకచోట చేర్చడం ద్వారా వ్యూహాత్మక సినర్జీలను సృష్టిస్తాయి.

రక్తదానంపై అబాట్ అవగాహన ప్రచారం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశం గణనీయంగా పురోగమిస్తున్నప్పటికీ, దేశానికి అవసరమైన రక్త సరఫరాలో ఇప్పటికీ అంతరం ఉంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం, భారతదేశానికి ప్రతి సంవత్సరం సగటున 14.6 మిలియన్ల రక్త యూనిట్లు అవసరమవుతాయి. అయితే ఏటా దాదాపు ఒక మిలియన్ యూనిట్ల స్థిరమైన కొరత కలిపిస్తుంది. ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని చూపుతూ, గ్లోబల్ హెల్త్కేర్ లీడర్ అబాట్ తమ ప్రపంచవ్యాప్త దాతల నియామక ప్రచారం 'బీఈటీహెచ్1, (బెడ్ 1)ను విస్తరించింది. మొట్టమొదటిసారిగా రక్త దాతల కోసం ప్రచార గీతం 'గివ్ బ్లడ్... గెట్ గుడ్ వైబ్స్ 'ను విడుదల చేసింది. ఈ పాట భారతీయ యువతను రక్తదానం చేసేలా ప్రేరేపించడంతో పాటుగా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడానికి సమకాలీనమైన, మెరుగైన విధానంగా రక్తదానంను చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతీయ హిప్-హాప్ కళాకారుడు, రాపర్, గీత రచయిత, రంగస్థల ప్రదర్శనకారుడు ఎంసీ హెడ్జెట్గా పిలువబడే తమోజిత్ ఛటర్జీ స్వరాలు అందించారు.